STUAP
రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
The State Teachers' Union, Andhra Pradesh
STU
H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# MEDICAL REIMBURSEMENT ONLINE (ABOVE RS.50000/-)

## ది.01-01-2022 నుండి EHS PORTAL నందు చేయుటపై - వివరణ

**కూర్పు:** శ్రీ డి.దేవరత్నం స్కూలు అసిస్టెంట్(లెక్కలు) శ్రీ షేక్ మహమ్మద్ రఫీ, సె.గ్రే.టీ.
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బ్రాహ్మణపల్లి మం.ప.ప్రా.పాఠశాల(సీతారాంపురంతండా)
పిడుగురాళ్ళ మం.,గుంటూరు జిల్లా.9949407437. పిడుగురాళ్ళ-522413,గుంటూరు జిల్లా.9290794844

**గౌరవనీయులైన డి.డి.ఓ.లకు / సంఘ ప్రతినిధులకు / ఉపాధ్యాయులకు**

**Rc.No.ESE02-24021/11/2021-MDCL-CSE Dt.16/12/2021of CSEAP** వారి వారి ఉత్తర్వులు ప్రకారంగా సర్వీసు రెగ్యులర్ ఉపాధ్యాయులు&ఉపాధ్యాయేతర సిబ్బంది యొక్క వైద్యఖర్చులు రూ:50000/-పై ఐన వారు **మెడికలు రియంబర్సుమెంటు ప్రతిపాదనలు** ఆన్‌లైన్ నందు **CSE PORTAL నుండి కాకుండా EHS PORTAL లో మాత్రమే ది. 01-01-2022 నుండి సమర్పించవలసినదిగా సంబంధిత డి.డి.ఓ / ట్రెజరీ వారికి ఆదేశాలు జారీ చేసియున్నారు.**

**EHS PORTAL (Dr.NTR VAIDYASEVA Trust-AHCT) లో ఆన్‌లైన్ చేయు విధానము:**

1) మనము రెగ్యులర్ గా **Health Cards** డౌన్‌లోడ్ మరియు వాటి నందు మార్పు,చేర్పులు చేసుకొనే http://www.ehs.ap.gov.in వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి **Registrations** అనే దానిని క్లిక్ చేయగా వచ్చేటువంటి ఆప్షన్‌లోని **Initiate Medical Reimbursement** ఆప్షన్ ఎంచుకొని మెడికలు రియంబర్సుమెంటుకు చెందిన పూర్తి వివరాలు నమోదు చేసి క్రింద తెలుపబడిన డాక్యుమెంట్లు నిబంధనలు ప్రకారంగా అప్‌లోడ్ చేయగా **INITIATE** అనే ఆప్షన్ వస్తుంది. దీనిని క్లిక్ చేయగా ఒక రిఫరెన్సు నెంబరు జనరేట్ అయి సంబంధిత డి.డి.ఓ.లాగిన్ లోకి ఉద్యోగి యొక్క మెడికలు రియంబర్సుమెంటు ప్రతిపాదనలను బదిలీ కాబడును.

**1) Photo of the Patient, 2) Appendix-II 3) Non-Drawal Certificate 4) Emergency Certificate, 5) Essentiality Certificate 6) I.P Bills 7) Discharge Summary 8) Consolidation Bill 9) Declarations (Employee / DDO ) 10) Referral Hospital Copy 11) Other Relevant Medical Reports 12)Others 13) DDO Covering Letter / Employee Requistion and Others 14) Aadhar Cards 15) Bank Pass Book 16) Dependent Certificate and If any Required Documents**

2) తదుపరిచర్యగా డి.డి.ఓ.లు వారి యొక్క లాగిన్‌ను ఓపెన్‌చేసి సంబంధిత ఉద్యోగి ప్రతిపాదనలను పరిశీలించి డి.డి.ఓ.గారి డిక్లరేషన్ అప్‌లోడ్ చేసి ఓకే చేయవలెను. ఏమైనా ప్రతిపాదనలలో పొరపాటు వుంటే రిజక్ట్ చేయబడును. ఉద్యోగి ప్రతిపాదనల నందు జరిగిన పొరపాట్లను సవరించి తిరిగి డి.డి.ఓ. గారికి పంపు కొనవలెను.

**గమనిక:** బదిలీ/పదోన్నతి పొందిన చాలామంది ఇంకనూ పాత డిడిఓ లాగిన్‌లోనే వున్నారు. ఇప్పటికైనా అటువంటి వారు వెంటనే ఏ డిడిఓ పరిధిలో పనిచేసే వారు తప్పకుండా సంబంధిత డిడిఓ పరిధిలోకి వచ్చే విధంగా మరియు అధార పడిన కుటుంబ సభ్యులను తప్పనిసరిగా **EHS** లో నమోదు చేసుకొన వలెను. లేకుంటే క్లైమ్ వీలు కాదు.

3) సంబంధిత ఉద్యోగి రియంబర్సుమెంటు ఏ,ఏ స్థాయిలలో వున్నది అనే విషయాన్ని http://www.ehs.ap. gov.in వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి **Registrations** అనే దానిని క్లిక్ చేయగా వచ్చేటువంటి Medical Reimbursement Claime Track ఆప్షన్ ద్వారా గాని **Dr.NTR VAIDYASEVA Trust** వెబ్‌సైట్ లోని **Medical Reimbursement Status** ఆప్షన్ ద్వారా గాని ఎప్పటికప్పుడు చూచుకొని అవసరమైన తగుచర్యలను తీసుకొనవలెను.

**గమనిక:** దీనికి చెందిన అన్ని ప్రపోజల్ డాక్యుమెంట్స్ www.palnadu.stuap.org website నందు కలవు.

**రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆం.ప్ర, పల్నాడు జిల్లాశాఖ వారి యొక్క అభినందనలతో - Ratnam-Rafi**